తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
**జనంసాక్షి**
www.janamsakshi.org
**వరంగల్ - ఆదిలాబాద్**
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
22 మార్చి 2024
పేజీలు : 08



# బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

- కారు దిగి కాంగ్రెస్ లో చేరిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



**భైంసా మార్చ్ 21 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డిగారి విఠల్ రెడ్డి ఎట్టకేలకు తన స్వంత గూటికి చేరుకున్నాడు. హైదరాబాద్ లో ముందుగా మంత్రి సీతక్కను కలిసిన విఠల్ రెడ్డి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నాడు. ఈ సంధర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. దింతో ఎట్టకేలకు తన సొంత గూటికి చేరాడు. కాంగ్రెస్ పార్టీ తరపున 2014 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రమాదేవిపై గెలుపొందిన విఠల్ రెడ్డి అనంతరం అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. అనంతరం 2018 లో టీఆర్ఎస్ తరపున బరిలోకి దిగి మరోమారు బీజేపీ అభ్యర్థి రమాదేవిపై మిగతా 2లో..

# తాగునీటికి ఇబ్బందులు తలెత్తవద్దు

- ప్రతి ఇంటికి తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు ప్రతినిధి, మార్చి 21(జనంసాక్షి) :** తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా వేసవి కాలంలో ప్రతి ఇంటికి త్రాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ తో కలిసి త్రాగు నీటి సరఫరా పై మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి ఎద్దడి సమస్య ఉన్నా గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని రాబోయే మూడు నెలల లో గ్రామాలలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించాలని అన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాలలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయాలని, అటవీ ప్రాంతంలో ఉండే గిరిజనులకు గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని అందించాలని, అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని, గ్రామాలలో ఉండే బోర్ వెల్స్, హ్యాండ్ పంప్స్ పనితీరు పరిశీలించాలని పనిచేయని బోర్వెల్స్ హ్యాండ్ పంప్స్ ను మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా వేసవి కాలంలో అప్రమత్తంగా ఉండాలని నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని సూచించారు. వేసవికాలంలో భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని తద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం ధర్మవరం లోని వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులలో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు మిగతా 2లో..

# నిర్లక్ష్యం వదిలింది!

**జనంసాక్షి దినపత్రిక కథనానికి స్పందన**




నిర్లక్ష్యం అల్లుకుంది

**మంగపేట మార్చి 21(జనంసాక్షి) :** 'నిర్లక్ష్యం అల్లుకుంది' అనే శీర్షిక జనంసాక్షి దినపత్రికలో ఈ నెల 19 న ప్రచురితం కాగా విద్యుత్తు స్తంభాలకు చెట్ల తీగలు అల్లుకుంటున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. మండలంలోని చెరుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెరుపల్లి నుంచి సొల్లబోరు వెళ్లే మార్గంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో విద్యుత్ స్తంభాల మీద నుంచి పలు రకాల చెట్ల తీగలు అల్లుకుంటున్నాయి అని అలాగే స్తంభాల చుట్టూ ముళ్ల పొదలు పెరిగినా..పట్టించుకోవడ ం లేదు...షాట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉందని ప్రచురించగా వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ మండలాధికారి ప్రశాంత్ ఆదేశాల మేరకు చెరుపల్లి అసిస్టెంట్ లైన్ మెన్ ఉదయ్ ఆధ్వర్యంలో క్లీనింగ్ పనులను పూర్తి చేయడం జరిగింది. ఈ విషయంపై కాలనీవాసులు జనంసాక్షి దినపత్రికకు అభినందనలు తెలపగా కాలనీవాసులు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అటవీ సంరక్షణ జీవకోటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

- అటవీ డివిజనల్ అధికారి ఎస్.రమేష్, అటవీ చెన్నూరు రేంజ్ అధికారి కే శివకుమార్







**చెన్నూరు మార్చి 21 (జనం సాక్షి) :** అంతర్జాతీయ అటవీ సంరక్షణ దినోత్సవం సందర్భంగా చెన్నూర్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల విద్యార్థులకు అటవీ డివిజనల్ అధికారి ఎస్ రమేష్, చెన్నూరు రేంజ్ అధికారి కే శివకుమార్ అడవులు మానవ మనుగడపై ప్రభావం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగ విద్యార్థులకు అడవుల వల్ల లాభాలు అడవులలో దొరికే అనేక రకాలైన మొక్కలు వాటి ప్రాముఖ్యత, అడవిలోని జంతువులు పక్షులు వాటి వల్ల కలిగే మానవ ప్రయోజనాలు వాటిపై అవగాహన కల్పించారు. శివారం ముసళ్ళ అభయారణ్యంలో సందర్శన నిమిత్తం ఏర్పాటు చేసిన బోటింగ్ మరియు ఎల్ మడుగులో ఉన్న మో సల్లు నీటి కుక్కలు మొదలైన నీటి ప్రాణుల గురించి విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపిస్తూ వాటి వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థు లకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కెవిఎమ్ ప్రకాష్ ఎఫ్ ఎస్ ఓ బాలకృష్ణ, శ్రీకాంత్ ఎఫ్ బి ఓ సౌజన్య అటవీశాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నాటు సారా స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

**భీమదేవరపల్లి, మార్చి 21(జనం సాక్షి) :** ముల్కనూరు గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందినటువంటి రాజయ్య అనే వ్యక్తి నుంచి నాలుగు లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు కాజీపేట సీఐ చంద్రమోహన్ తెలిపారు. ఇటీవల కాలంలో ముల్కనూర్ వడ్డెర కాలనీలో కొంతమంది అటు పోలీసులు, ఎక్సైజ్ అధికారులు కనుకప్పి గుడుంబా వ్యాపారం చేస్తున్నారని వారిని త్వరలోనే కనిపెట్టి వాటిమీద పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నామని ,వారందరినీ త్వరలోనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. ఇందులో భాగంగా వారం రోజుల క్రితం గుడుంబా అమ్ముతూ దొరికినటువంటి గొల్లెన రజిత అనే మహిళ ను రిమాండ్ కు తరలించామని, ఇట్టి మహిళ గతంలో భీమదేవరపల్లి ఎమ్మార్వో దగ్గర బైండోవర్ అయి, తిరిగి అదే గుడుంబా అమ్ముతూఎక్సైజ్ అధికారులకు దొరకడంతో అట్టి మహిళాపై బ్రీచ్ కేస్ నమోదు అయిందని ,అట్టి మహిళ ఎట్టి పరిస్థితులలో కూడా ప్రభుత్వానికి జరిమానా లేదా ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని సీఐ తెలిపారు. ఇట్టి మహిళా ఎక్సైజ్ అధికారుల నుండి తప్పించుకు తిరుగుతుందని ,ఆమెపై కఠినంగా చర్యలు తీసుకునే అవకాశాలున్నట్లు ఎక్సైజ్, సీఐ చంద్రమోహన్ తెలిపారు. ఎవరైనా నాటుసార అమ్మిన, కొన్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. ఇట్టి దాడులలో ఎక్సైజ్ ఎస్సై తిరుపతి, ఖలీల్ కోటి, లాలయ్య, వీరమల్లు, రషీద్, అయ్యూబు ,వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక సమావేశం

**ఖానాపూర్ మార్చి 21 (జనంసాక్షి):** మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నీటి ఎద్దడి నివారణ చర్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎం పీ ఓ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో త్రాగునీటి సరఫరా, వడదెబ్బ అంశాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ శాఖ, వైద్యశాఖ అధికారులు హాజరుకానున్నట్లు వివరించారు.

## విస్తృతస్థాయి సమావేశానికి సీతక్క హాజరు

**ఖానాపూర్ మార్చి 21 (జనంసాక్షి) :** ఈనెల 23వ తేదీన నియోజకవర్గ కేంద్రంలోని జెకె ఫంక్షన్ ప్లాజాలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క హాజరు కానున్నారని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు, పార్టీ బాధ్యులు, బూత్ స్థాయి నాయకులు, అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## మండలంలో డీఎల్‌పిఓ పర్యటన



**ఖానాపూర్ మార్చి 21 (జనంసాక్షి) :** మండలంలోని ఎర్వచింతల్, కొలాంగూడా, బీర్నంది గ్రామాలలో డి ఎల్ పి ఓ రమేష్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన మురికి కాలువలు, సీసీ రోడ్లు పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపిఓ చంద్రశేఖర్ తో పాటు పలువురు సిబ్బంది ఉన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

- సొంత ఖర్చులతో మురికి తొలగింపు



**ఖానాపూర్ మార్చి 21 (జనంసాక్షి) :** పట్టణంలోని ఐదవ వార్డు కౌన్సిలర్ పరిమిలత సురేష్ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గురువారం వార్డు పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మురికి కాలువ శిథిలమై నీరు నిలిచిపోయింది. మురికి నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుందని గమనించిన కౌన్సిలర్ సొంత డబ్బులు వెచ్చించి జెసిబి ని రప్పించారు. వెంటనే మురికి కాలువ పూడికతీత తీయించి నిలిచిన మురికి నీటిని తొలగింపజేశారు. టవర్స్ కాలనీలో కూడా మురికి కాలువ పైకప్పు తెరుచుకోక నీరు నిలిచిపోయిన సమస్యను కూడా పరిష్కరించారు. ప్రజలు అనారోగ్య బారిన పడకుండా మురికిని తొలగించిన కౌన్సిలర్ తీరు పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం



**నెక్కొండ, మార్చి 21 (జనం సాక్షి) :** మండల మున్నూరు కాపు సంగం మండల కేంద్రంలో మున్నూరు కాపు ల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి నెక్కొండ మండల సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల పెద్దలు మాట్లాడుతూ మున్నూరు కాపు ల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదాసు రవి ,మండల ఉపాధ్యక్షులు బండి శివకుమార్ ,ప్రధాన కార్యదర్శిలు పదాల రవికుమార్ ,ఎడ్ల సురేందర్ ,సహాయ కార్యదర్శి మద్దికుంట్ల నాగేష్ ,పట్టణ అధ్యక్షులు బైరు కుమారస్వామి ,సలహాదారులు అశోక్ కుమార్ ,గై లక్ష్మణ్ , ఎడ్ల కిష్టయ్య ,జల్లి బుచ్చయ్య ,ఈదుల యాకయ్య ,పదల సురేందర్ ,యసం హరికృష్ణ ,సత్యనారాయణ ,బైరా రాజాలు మేండే రవి ,కుమారస్వామి ,ఎడ్ల సందీప్ ,నీలం రవి చీకటి సుమన్ కొల నరేష్ మల్లయ్య దానం రాజు రవులపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్

గెలిచి రెండు పర్యాయాలు విజయం సాధించాడు. ఈ మధ్య కాలంలో విఠల్ రెడ్డిపై వ్యతిరేకత పెరగడం, పార్టీలోని సీనియర్ నాయకులు తిరుగుబాటు చేయడంతో 2023 ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసాడు. తన అనుచరులను ముందుగానే కాంగ్రెస్ పార్టీలోకి పంపి ఎట్టకేలకు కాంగ్రెస్ తీర్థం పుచుకుంటారన్న ఊహాగానాలు నిజం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు.

## తాగునీటికి ఇబ్బందులు తలెత్తవద్దు

పాటిస్తూ ఏప్రిల్ 25 తేదీలోపు పూర్తి చేసి, వాటర్ ట్యాంకు నుండి నీటి సరఫరా జరగాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, ఎన్పీడీసీఎల్ డిఈ నాగేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ఎస్ఈ మల్లేశం, డిసిఓ సర్దార్ సింగ్, యంపిడిఓ విజయ, గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కండువా కప్పుకున్న సుగుణ



**ఖానాపూర్ మార్చి 21 (జనంసాక్షి) :** రానున్న పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్న ఆత్రం సుగుణ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం రాజధాని నగరంలో ముఖ్యమంత్రిని కలిసిన ఆమె సీతక్క ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్, తదితరులు ఉన్నారు.

## రేణుక ఎల్లమ్మ అష్టమ వార్షికోత్సవ కరపత్రం విడుదల



**ఖానాపూర్ రూరల్, 21 మార్చి (జనం సాక్షి):** ఉత్తర వాహిని గౌతమి ఈ గోదావరి నది తీరాన వెలసిన రేణుక ఎల్లమ్మ తల్లి 8వ అష్టమ వార్షికోత్సవం సందర్భంగా ఖానాపూర్ గౌడ కులస్తులు గురువారం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈనెల 26 నుండి వచ్చే నెల రెండవ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని అలాగే ప్రతి రాత్రి ఒగ్గు కళాకారులచే ఒగ్గు కథలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని గౌడ కులస్తులు తెలిపారు.

## చింతకాయల యాదగిరి పార్థివదేహాన్ని నివాళి

- మాజీ మంత్రి డిఎస్ రెడ్యానాయక్



**దోర్నకల్, మార్చి 21 (జనం సాక్షి) :** దోర్నకల్ మండల తోడేళ్లగూడెం గ్రామంలో కురవి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట లాలయ్య మామ చింతకాయల యాదగిరి స్వర్గస్తులవగా పార్థివదేహాన్ని సందర్శించి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్. ఆయన వెంట బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్, తోడేళ్ళగూడెం మాజీ సర్పంచ్ పగడాల అంజయ్య, సొసైటీ వైస్ చైర్మన్ యలమది మన్మధరావు, కో ఆప్షన్ మెంబర్ ఎస్కే లాల్మియా,బిఆర్ఎస్ కురవి మండల యూత్ అధ్యక్షులు బానోత్ రమేష్,మండల ఎస్టి సెల్ అధ్యక్షులు బానోత్ రాము,బిఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు బానోత్ గణేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం

- 14 రోజుల నుంచి లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్...
- 483 బృందములతో ఇంటింటి సర్వే
- అధికారులను ఆదేశించిన జిల్లా అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య



**ములుగు ప్రతినిధి,మార్చి21(జనం సాక్షి):** ములుగు జిల్లాలో మార్చి 11వ తేదీన ప్రారంభించిన కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమము,లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ 14 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం నాటికి 11రోజులు పూర్తి అయిన సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,జిల్లాలో 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు 483 బృందములు, కుష్టు వ్యాధిగ్రస్తుల కొరకు ఇంటింటిని సందర్శిస్తూ అనుమానితులను గుర్తిస్తున్నారు. గురువారం రోజున వరకు ఈ కార్యక్రమం ప్రారంభించిన రోజు నుండి 715 మంది అనుమానితులను గుర్తించడం జరిగింది. జిల్లాలో గురువారం రోజు వరకు 2,67,728 మందిని పరీక్షించడం జరిగింది. ఇందులో 715 మంది అనుమానితులను గుర్తించడం జరిగింది. అనుమానితులలో ఇద్దరికీ వ్యాధి నిర్ధారణ జరిగినది. ఇంకా రోగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నవి. ఇప్పటివరకు 90% సర్వే పూర్తి అయినది. మిగిలినవి మూడు రోజులలో పూర్తి చేయవలసిందిగా వైద్యాధికారులకు, లెప్రసీ నోడల్ ఆఫీసర్లకు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలకు వైద్య సిబ్బందికి డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆదేశించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ వైద్యాధికారులకు లెప్రసీ నోడల్ పర్సన్‌లకు, సందర్శించే టీం లందరిని ఉద్దేశించి ఇంకా ఎవరైనా అనుమానితులు శరీరంపై మొద్దు బారిన మచ్చలు లాంటివి ఏమైనా కలిగి ఉన్నట్లయితే,ధైర్యంగా ముందుకు వచ్చి టీమ్లకు వారి వివరములు అందజేయవలసినదిగా కోరారు. ఈ సర్వేలో వచ్చిన అనుమానితులను వైద్యాధి కారులు త్వరగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరపవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు, అనధికారులు ,ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు ,యువకులు జయప్రదం చేయవలసినదిగా కోరారు.

## ఫెర్టిలైజర్ షాప్‌ల తనిఖీ



**దంతాలపల్లి మార్చి 21(జనం సాక్షి) :** మండలం లోని కుమ్మరి కుంట్ల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ పేర్టిలైజర్ షాప్ లలో గురువారము తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఎరువులకు సంబంధించిన బిల్లులు, లేకుండా విక్రయాలు జరిపిన, ఎంఆర్పి కంటే అధిక ధరలకు విక్రయాలు జరిపిన డీలర్ ల పై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించడం జరిగింది. అదేవిదంగా ప్రతి రైతుకు ఆధార్ ద్వారా మాత్రమే ఎరువులు అందించాలని, స్టాక్ బోర్డు రోజువారీగా అప్డేట్ చేయాలనీ సూచించడం జరిగింది. నిబంధనలను అతిక్రమించిన వారికీ లైసెన్స్ రద్దు అయ్యేలా చర్యలు తీసుకుంటామని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు లీటర్ల గుడుంబా పట్టివేత

- ఒకరిపై కేసు నమోదు

**దంతాలపల్లి మార్చి 21(జనం సాక్షి) :** మండలంలోని రేపోని గ్రామానికి చెందిన ఊర్ల గొండ రాములు అనే వ్యక్తి వద్ద 6 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నాటు సార కుటుంబాలు అమ్మిన, రవాణా చేసిన చట్టరీత్యా నేరమని , అలాంటి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## పట్టణ ప్రజలకు తాగునీటిని అందించేందుకు చర్యలు

**సర్సంపేట, మార్చి 21 (జనం సాక్షి) :** రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని నర్సంపేట పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గత ఆదివారం నాడు నర్సంపేట పట్టణంలోని నల్లాల బావిని, ఫిల్టర్ బెడ్, వరమ్మతోట బావిని, స్వయంగా పరిశీలించి, స్థానిక కమిషనర్, మున్సిపల్ అధికారులతో మాట్లాడి పట్టణ ప్రజలు సాగునీటి సమస్య ఎదుర్కొనే ప్రమాదం ఉందని తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించగా స్పందించిని స్థానిక కమిషనర్ , మున్సిపల్ అధికారులు, నల్లాల బావి దగ్గర పట్టణ ప్రజలకు తాగు నీటిని అందించే చర్యలను చేపడుతున్న మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## పరీక్షా కేంద్రాల తనిఖీ



**స్టేషన్ ఘన్ పూర్, మార్చి 21 (జనం సాక్షి) :** స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న బాలికల ఉన్నత పాఠశాల ఘనపూర్,ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) కేంద్రాల ను రెవెన్యూ డివిజినల్ అధికారి డి ఎస్ వెంకన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో వసతుల ను అలాగే పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలను రాసి అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండలనోడల్ అధికారి కొమురయ్య పాల్గొన్నారు.

# పార్టీ వ్యతిరేకుల్లారా..! ఖబర్దార్!!

- జనగామ నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్



**బచ్చన్నపేట మార్చ్ 21( జనం సాక్షి) :** జనగామకూ నియోజక వర్గంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు వాళ్ల దుర్బుద్ధితో స్వార్ధం కోసం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మీద గాంధీ భవన్ లో కంప్లైంట్ చేయటం చాలా సిగ్గుమాలిన చర్య అని నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగి రెడ్డి నరేష్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలుగా చేర్యాల జనగామ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం పరితపించే కొమ్మూరి మీద పిర్యాదు చేయటం చాలా బాధకరమని ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయటం వారికే సాధ్యం అని అన్నారు ప్రతాప్ అన్న దగ్గర ఉండి అన్నం పెట్టిన వారికీ సున్నం పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారు అది వారి వ్యక్తిత్వానికి నిదర్శనమని అన్నారు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి నాయకుడి కన్నుసన్నల్లో నడిచినట్టు నటించి కాంగ్రెస్ పార్టీ ముసుగులో పార్టీ కి కొమ్మూరికి వెన్నుపోటు పొడిచి ప్రత్యర్థి తో లోపాయకారి ఒప్పందం చేసుకొని రిజల్ట్ తరువాత అజ్ఞాతంలో ఉన్నా వీళ్ళు ప్రజలకూ పార్టీకి దూరంగా ఉండి ఇప్పుడూ ఏకంగా అన్నం పెట్టిన వారికీ సున్నం పెట్టే వీరి వేషాలు ప్రజలు కార్యకర్తలు గమనిస్తున్నారని ఈ పద్ధతి మర్చుకొకపోతే ప్రజలు కార్యకర్తలు ఉరికించి కొట్టే రోజులూ త్వరలో వస్తాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, కొక్కలకొండ బాబు, మహేందర్, ఎద్దు నాగయ్య, హరీష్, కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు

## పీహెచ్‌సీలో అదనపు కలెక్టర్ శ్రీజ తనిఖీ



**ములుగు ప్రతి నిధి, మార్చి 21 (జనంసాక్షి) :** వాజేడు మండలం కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో నిర్వహించు సేవలపై డాక్టర్ మహేందర్ వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గదిని అందులో అత్యవసర మందుల నిలువలను లభ్యంగా ఉన్నాయా పరిశీలించారు. తదుపరి ఫిమేల్ వార్డును సందర్శిచి, రోగులు అడ్మిట్ అయి చికిత్స పొందుతున్న వారితో ఆసుపత్రిలో అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. ఈ సమయంలో ఒక గర్భిణీ స్త్రీ కూడా కాన్పు కొరకు వార్డులో చికిత్సలో ఉన్నారు. అనంతరము ఫార్మసీ స్టోర్ ను సందర్శించి, ఫార్మసీలో మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి, అత్యవసరమైన డ్రగ్స్ ను సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుండి సమకూర్చుకోవాలని, మందుల కొరత రాకుండా నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాస్ కాపీ జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు, నిరంతరం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటు చేయాలనీ, ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్ ను అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సూపర్వైజర్ కోటిరెడ్డి, ఫార్మసిస్ట్ మనీషా, స్టాఫ్ నర్స్ రాజేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ రజిని వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గా కోల కార్తిక్ గౌడ్



**వరంగల్ ఈస్ట్, మార్చి 21 (జనం సాక్షి) :** హైదరాబాద్ లోని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కార్యాలయం లో రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ అధ్వర్యంలో ముక్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ కి చెందిన అడ్వకేట్ కోల కార్తిక్ గౌడ్ ని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర యూత్ ఇంఛార్జి వెలకుర్తి నాగరాజు , గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షుడు కుళ్ళ సతీష్, యూత్ నాయకులు పగడాల భరత్, బీసీ నాయకులు అనిల్, కోటీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ఎంసీఎంసీ, మీడియా సెంటర్లు ఏర్పాటు



**వరంగల్ ఈస్ట్, మార్చి 21 (జనం సాక్షి) :** ఎంసీఎంసీ, మీడియా సెంటర్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంసిఎంసి, మీడియా సెంటర్లలో విధులు నిర్వర్తించే సిబ్బందితోపాటు అక్కడ చేసిన ఏర్పాట్లను గురించి సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి .వి. భాను ప్రసాద్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పరిశీలించి ఇప్పటివరకు ఏవైనా ఫిర్యాదులు వచ్చాయా అని సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులకు సంబంధించిన సమాచార నివేదికను ఎన్నికల విభాగానికి అందించాలని సూచించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



దంతాలపల్లి మార్చి 21(జనం సాక్షి)పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ, ఇతర వ్యాధి నియంత్రణ టీకాలను రైతులు తమ పశువులకు వేయించాలని మండల పశు వైద్యాధికారి వినోద్ కోరారు. మండలంలోని వేములపల్లిగ్రామంలో గురువారం నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరంలో 130 పశువులకు టీకాలు వేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులకు పోగులు (పశువుల ఆధార్ కార్డు) లేని వాటికి పోగులు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి రాజేందర్, వెంకన్న శివ రైతులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొలిపాక సతీష్



స్టేషన్ ఘన్ పూర్ , మార్చి 21 , ( జనం సాక్షి ) :తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఘనపూర్ మండలకేంద్రానికిచెందిన కొలిపాక సతీష్ ఎన్నికయ్యా రు. ఈ సందర్భంగా కొలిపాక సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న నాయీ బ్రాహ్మణులు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఈ కమిటీనీ ఎన్నుకోవ డం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి , విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ మంత్రి, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల సహ కారంతో రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం పాటు పడతామని అన్నారు. తన నియమానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్నకి, వెంకటస్వా మికి,శ్రీనివాస్ కు, శ్రీహరికి,డాక్టర్ దయానంద్ కు,విజేందర్ కు, ఏకాంబరంకు తదితరుల కు కృతజ్ఞతలు

## ముమ్మరంగా కొనసాగుతున్న సామాజిక తనిఖీ



తొర్రూరు రూరల్ మార్చి 21(జనం సాక్షి) తొర్రూరు మండలంలోని 29 గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2022 23 సంవత్సరంలో జరిగినటువంటి అభివృద్ధి పనులపై సాట్ వారి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా తొరూరు మండలం అమ్మాపురం గ్రామంలో జరిగినటువంటి ఉపాధి హామీ పనుల లో భాగంగా కూలీలకు గాను 919216 రూపాయలు, మెటీరియల్ ఖర్చులకు గాను 3,20,573 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని వీటికి సంబంధించిన కొలతల పుస్తకాలు మరియు మస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని అమ్మాపురం బిఆర్పి వేల్పుల యాకయ్య అన్నారు. అమ్మా పురం గ్రామంలోని శ్రీరాములకుంటలో జరిగిన రేగడి పూడిక తీత పనులకు సంబంధించిన కొలతలను పంచాయతీ కార్యదర్శి శ్రావణి సమక్షంలో బిఆర్పి యాకయ్య పని ప్రదేశాన్ని భౌతికంగా పరిశీలించిన అనంతరం కొలతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి ఎస్ ఏ కుర్ర సాత్విక్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ యాకయ్య గ్రామపం చాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ మంచిర్యాల రేకుర్తోళ్లకు దండాలయ్య



చెన్నూర్, మార్చి, 21 (జనం సాక్షి) గర్మిళ్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఉచిత కంటి చికిత్స పరీక్షలు చేయించుకుని మొదటి విడతగా రేకుర్తి మంది ఆపరేషన్ విజయ వంతం చేసుకుని తిరిగి వచ్చిన సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు మోదంపూర్ వెంకటేశ్వర్ ఆప్యాయతగా వారిని పలకరించి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంటి ఆపరేషన్ చేయించుకున్న వారందరూ ఆనందో త్సవాలతో మా జీవితాల్లో వెలుగులు నింపిన గర్మిళ్ల లైన్స్ క్లబ్ మరియు రేకుర్తి వైద్యులకు సిబ్బందికి దండాలయ్యా అంటూ చేతులెత్తి మొక్కారు. ఎక్కడ సమస్య లేకుండా చాలా బాగా చూసుకుని తిరిగి చెన్నూరుకు చేర్చడం సంతోషంగా ఉంది అని కొనియాడారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ ఉచిత పండ్లను వారికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాఘవేందర్ కోశాధికారి శంకర్ లింగం, జాడి తిరుపతి, ఆర్ఎంపి వైద్యులు ఫిరంగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల సరళి పరిశీలిన

## థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్) పేపర్ కు 99.90 శాతం మంది విద్యార్థుల హాజరు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ బ్యూరో, మార్చి 21(జనంసాక్షి ): పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో భాగంగా పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (TSSWREIS HS) ను సందర్శించి,పరీక్షల సరళిని ఆయన పరిశీలించారు. అలాగే వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరినీ అనుమతించవద్దని పేర్కొన్నారు. అదే విధంగా డీఈఓ, చీఫ్ సూపరింటెండెంట్ ల నుంచి పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బందిని తనిఖీ చేసి అనుమతించాలన్నారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ప్రహరీ గోడ సరిగా లేని చోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం గురువారం నిర్వహించిన థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్) పరీక్షకు జిల్లా వ్యాప్తంగా (6698) మంది విద్యార్థులకు గాను (6691) మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు. అలాగే ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని, (99.90) శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చెప్పారు. ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రాము, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో 'రజాకార్' చిత్ర యూనిట్ సందడి

## ప్రత్యేక ఆకర్షణగా సినీ నటి అనసూయ

## సినీనటులను చూసేందుకు భారీగా వచ్చిన ప్రజలు



బయ్యారం,మార్చి21(జనంసాక్షి):గురువారం మండల కేంద్రంలో రజాకార్ చిత్ర విజయోత్సవంలో భాగంగా ఆ చిత్ర యూనిట్ సందడి చేశారు.డైరెక్టర్ యాట సత్యనారాయణ,సంగీత దర్శకుడు భీమ్స్, నటి అనసూయ తో పాటు చిత్ర నటీ నటులు బయ్యారంలోని గాంధీ సెంటర్ ప్రాంగణంలోని అమరవవీరుల స్తూపాన్ని సందర్శించి అమరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం భీమ్స్ మాట్లాడుతూ... పోరాటాల పురిటిగడ్డ బయ్యారంలో పుట్టినందుకు అదృష్టంగా భావిస్తున్నానని, రజాకార్ సినిమా బయ్యారం చరిత్రతో ముడిపడి ఉందని, ఇక్కడి అమరవీరులు రజాకార్లతో పోరాడి ప్రాణాలు కోల్పోయినవారిలో మా తాత కూడా ఉన్నారని గుర్తు చేశారు. డైరెక్టర్ యాట సత్యనారాయణ మాట్లాడుతూ... సినీ కుటుంబంకు భీమ్స్ ని అందించినందుకు బయ్యారం గడ్డకు అభినందనలు తెలిపారు. భీమ్స్ పట్టుబట్టి బయ్యారం కు చిత్ర యూనిట్ వచ్చేలా చేశారని, జన్మనిచ్చిన గడ్డపై తనకున్న ప్రేమ గొప్పదని కొనియాడారు. అనంతరం నటి అనసూయ మాట్లాడుతూ. ..తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తినైనప్పటికి రజాకార్ సినిమా లో నటించేంతవరకు తెలంగాణ చరిత్ర తనకు తెలియనందుకు బాధపడుతున్నానని,నిజాం పాలన అంటే అభివృద్ధే అనుకున్నాను కానీ ఎన్నో అణచివేతలకు ఎదురొడ్డి కొట్లాడి నిలిచిన చరిత్ర తెలంగాణది అని ఆమె గుర్తు చేశారు.ఇది కేవలం సినిమా మాత్రమే కాదని మన చరిత్ర అని, ప్రతీ ఒక్కరూ తెలంగాణా అమరవీరులను స్మరించుకోడానికి, వారికి నివాళిగా రజాకార్ సినిమాని వీక్షించాలని ఆమె కోరారు.

## అకాల వర్షాలతో రైతులకు అపార నష్టం



నెరడిగొండ మార్చి21(జనం సాక్షి)జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలు వడ గళ్ళ వాన అపార నష్టాన్ని మిగిల్చింది .వేలాది ఎకరాలలో వేసిన పంటలు వర్షం కారణంగా చేతికొచ్చిన పంట నేలపాలు కాగా రైతుల కళ్ళల్లో కన్నీళ్లు మిగిలాయి. మూడు రోజుల పాటు అకస్మాత్తుగా భారీ ఈదురు గాలులతో కురిసిన వడగళ్ల వాన భారీ నష్టాన్ని మిగిల్చింది జిల్లాలోని కొన్ని మండలాలలో వేలాది ఎకరాలలో వేసిన జొన్న మొక్కజొన్న నువ్వు పంట రైతులు తీవ్ర నష్టాన్ని కలిగించింది.బోథ్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో వేలాది ఎకరాల్లో వేసిన జొన్న మొక్కజొన్న పంట వడ గండ్ల వానకు నేలకొరిగాయి.ప్రభుత్వం ప్రజా పతినిధులు అధికారులు వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ అధికారులచే దెబ్బతిన్న పంటల సర్వేను నిర్వహించి రైతులకు జరిగిన నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరం



నెరడిగొండ మార్చి21(జనంసాక్షి)వృక్షో రక్షతి రక్షితః చెట్లను మనం రక్షిస్తే అవి మనకు రక్షిస్తాయని,అందుకని మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరమని జిల్లా అటవీశాఖ అధికారి ప్రశాంత్ పేర్కొన్నారు. గురువారం రోజున అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల్లో అటవీశాఖ పర్యావరణ పరిరక్షణ చిత్ర లేఖలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఇటీ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు డి ఎఫ్ఓ బహుమతులు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః తెలంగాణ రాష్ట్రంలో హరితహారం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని,ఎక్కడా లేని విధంగా అడవులలో అత్యధికంగా మొక్కలు నాటి సంరక్షిస్తున్నామని,అడవుల్లో చెట్లను నరకకుండా అటవీ సిబ్బందికి సహకరించి అడవులను కాపాడాలన్నారు. అటవీ శాతాన్ని పెంచాలని వృక్ష సంపద పర్యావరణాన్ని సంరక్షించడం వలన అవి మనకు ఆక్సిజన్ ఇస్తుందని,మానవ మనుగడకు వృక్షాలు ఎంతో అవసరమని అందుచేత మొక్కలను నాటి ప్రకృతిని కాపాడదామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం హరితహారంలో భాగంగా పల్లె పట్టణ ప్రకృతి వనాలు పార్కులు నర్సరీలు ఏర్పాటుచేసి ప్రజలకు ఆలహదకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందిస్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జలమే జీవం జీవకోటికి బలం బలం



**చెన్నూర్ ,మార్చి, 21 (జనం సాక్షి)** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జలమే జీవకోటికి ప్రాణాధారం, కనుమరుగైపోతున్న భూగర్భ జలాలు పొదుపు చేయకుంటే రేపటి తరాలకు ఉండదు నీరు. మానవుడు ప్రతి జీవి బ్రతకడానికి నీరే జీవనాధారం నిత్యజీవితంలో మనం చేసే ప్రతి పని నీటి లభ్యత మీదనే ఆధారపడి ఉంది. మానవుని నిర్లక్ష్యం వలన నీటి పొదుపు పద్ధతులు పాటించకపోవడం నీటి వనరులను పెంపొందించుకోకపోవడం వలన ప్రశ్నార్థకంగా మారే పరిస్థితిలు ఏర్పడినాయి. ఇది ప్రస్తుతం ప్రపంచంలో ఎన్నో దేశాలను పట్టిపీడిస్తున్న ఎంతో త్రీ తీవ్రమైన త్రాగునీటి సమస్య 2025 సంవత్సరం నాటికి దాదాపు 50 దేశాలలో నీటి కొరత తీవ్ర రూపం దాలుస్తుందని ఐక్యరాజ్యసమితి గతంలోనే హెచ్చరించింది అయినా సమీప భవిష్యత్తులో మన భారతదేశం కూడా ఉండడం దురదృష్టకరం 1992లో బ్రెజిల్ లోని రియో డిజి నీరియా లో జరిగిన అంతర్జాతీయ పర్యావరణ అభివృద్ధి సంస్థ సదస్సులో నీటి అవసరత సమస్యను గురించి ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవం గా నిర్వహించి ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని నిర్ణయించింది. 2021 సంవత్సరంలో వాల్యూయింగ్ వాటర్ నీటి విలువ పేరిట ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. జలమే బలం భూగోళంపై మునగడ సాధిస్తున్న కోట్లాది ప్రాణులకు మీరే ప్రాణాధారం మన పూర్వీకులు నీటి వనరులు ఉన్నచోటే జనావాసాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందాయి నాగరికత అభివృద్ధి చెందాలంటే మానవ మడగాడ అభివృద్ధి సాధించాలంటే అతి విలువైన వనరులు నీరు మాత్రమే మన నిత్యజీవితంలో చేసే ప్రతి పని నీటి చుక్కల పైన ఆధారపడి ఉంది అనేది చారిత్రక సత్యం అదే నిత్యం. కల జీవులకు అవసరమైన నీటిని మానవ తప్పిదాలతో అవసరము కన్నా ఎక్కువ విచ్చలవిడిగా వినియోగిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన నీటి సమస్యకు ప్రతి ఒక్కరం కారణం అవుతున్నాం. తద్వారా కనీస అవసరాలకు నిత్యజీవితంలో నీటిని కొనుక్కునే దుస్థితి ఏర్పడింది. ఎలా చేయాలో నదులు సముద్రాలు సైతం కలుషితం చేస్తూ నిర్జీవంగా మార్చేస్తున్న మానవుని తప్పిదాల వలన అనేక ప్రాణాలు కనుమరుగవుతున్నాయి. ఐక్యరాజ్య సమితి ముఖ్య ఉద్దేశాలు సగటు ప్రతి మనిషి వాడే నీటి శాతాన్ని తగ్గించడం, నీటి నిలువలు చేసే పద్ధతులను పాటించాలని నొక్కి చెప్పడం, నీటిని దుబారాగా ఖర్చు చేయరాదని ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించడం, నీటి పొదుపు పద్ధతులు తెలియజేయడం, చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నీటిని ఇలా పొదుపు చేద్దాం కాళ్లకృత్యాలకు అవసరమైనంత నీటిని మాత్రమే ఉపయోగించాలి కుళాయిలు ఉపయోగించిన వెంటనే నిలుపుదల చేయాలి కూరలు పండ్లు కడిగేటప్పుడు అవసరమైన నీటిని మాత్రమే వాడాలి బట్టలు ఉతికే సమయంలో కులాయిని ఆపి నీటి వృధాను అరికట్టాలి రాత్రిపూట బిందెల నీళ్లు వృధాగా పాల వేయకుండా మొక్కలకు ఇతర అవసరాలకు వినియోగించాలి నీటి లీకేజీని వెంటనే అరికట్టాలి నీటి కాలుష్యాన్ని నివారించాలి ఇంకుడు గుంతలు నిర్మించుకుంటేనే ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. రహదారుల ప్రక్కన ఇంకుడు గుంతలు నిర్మించి వాన నీటిని పొదుపు చేయాలి చెరువుల్లో కూడిక తీసి నీటి నిల్వలు పెంచాలి కనీసం మూడు నుండి ఐదు మీటర్ల లోతు ఇసుక నిల్వలో ఉండాలని చెప్పే వాల్టా చట్టాన్ని అధిగమించిన అతిక్రమించిన వారిపై నాన్బెయిలబుల్ కేసులు విధించాలి ప్రజలలో విద్యార్థులు యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. నీటిని ఇలా రక్షించాలి చెరువులు కుంటలు నేలలో భూగర్భ జలాలలో కలుషితం కాకుండా రక్షించాలి ఫ్యాక్టరీ నుండి వెలువడే వ్యర్థాలను నదులు వాగులు వంకలలో కలవకుండా చర్యలు తీసుకోవాలి కర్మాగారాలలోన వెలువడే కలుషిత నీటిని ఈటిపి ఎట్లు ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా కలుషిత నీటిని శుభ్రం చేసి తిరిగి వాడుకునేలా చేయాలి నీటి కాలుష్య నియంత్రణ చట్టం 1974 ను ఖచ్చితంగా అమలు చేయాలి ఎన్విరాన్మెంట్ ప్రొటెన్షన్ సంరక్షణ పద్ధతులు చేయాలి. బాధ్యత మనవంతు బాధ్యతగా మన వాళ్ళందరికీ మరియు రేపటి తరాలకు నీరందాలంటే నీటిని పొదుపు చేసుకోవడం నీటి వనరులను పెంచుకోవడం తప్పనిసరి, బిందెడు నీళ్ల కోసం మహిళ దూరం వెళ్లాల్సిన పరిస్థితి పబ్లిక్ టాయిలెట్ల వద్ద పెట్రోల్ బంక్ ల వద్ద గంటలో తరబడి ఎదురు చూస్తున్నట్లు చూసే దృష్టి పోవాలంటే మన అలవాట్లు ఇప్పటికైనా మార్చుకొని పొదుపు మార్గంలో నడవాలి మన ప్రవర్తనలో మార్పు రావాలి లేకుంటే ఇంకా ఎంతకాలం ఈ భూగోళంపై బ్రతకలేము అనేది నిప్పులాంటి నిజం ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రకృతిలో సహజంగా పునరుద్ధరింపబడే సహజ వనరు అయినటువంటి నీరు అందక మానవ మనుగడకే ప్రమాదం దాపురించే పరిస్థితి ఉందని పర్యావరణవేత్తలు భూగర్భ జల నిపుణులు హెచ్చరిస్తున్నారు మనం చేసే తప్పిదాల వల్ల జల యజ్ఞాలు చేస్తూ నీటి నీ జల ప్రసారం లా పొందవలసిన దుస్థితి వచ్చేసింది. పుష్కలంగా స్వచ్ఛంగా సహజంగా లభించే నీరు ప్రస్తుతం డబ్బాలలో సీసాలలో కొనుక్కునే దుస్థితి ఏర్పడింది ప్రకృతి ఇచ్చిన వరం నీటిని అందరికీ పంచి పెట్టాల్సిన బాధ్యత మన మీద ఉంది మనం ఒక్క నీటి చుక్కను పొదుపు చేస్తే ఒక నీటి చుక్క మనం ఉత్పత్తి చేసినట్టే అనే సంకల్పబలంతో ఇకనైనా జీవాధారమైన మానవుని మనుగడ కోసం సకల ప్రాణుల కోసం అవసరం గా నీటి సంరక్షణ నీటి పొదుపు నేటి నుండే చేపడదాం అని ఈ సందర్భంగా గుండేటి యోగేశ్వర్ వేత్త, విద్యా శాఖ ,పర్యావరణ విద్యా శిక్షకుడు కోరడం జరిగింది.

## ఓటు వజ్రాయుధం ,ప్రతిఒక్కరు వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్



**నిర్మల్ బ్యూరో, మార్చ్21,జనంసాక్షి,,** ఓటు హక్కు వజ్రాయుధ ంలాంటిదని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్న కళాశాల విద్యార్థినులకు పోలింగ్ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు హక్కు అనేది దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమని ప్రతి ఓటరు మే 13 పోలింగ్ రోజున విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. యువత తాము ఓటు వేయడమే కాకుండా కుటుంబ సభ్యులు ఓటు వేసేలా ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజెయాలంటూ ఎన్నికల ప్రక్రియను వివరించారు. ఓటు హక్కును వినియోగించుకుంటే బలమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినవారు అవుతారని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నచ్చకపోతే ఎన్నికల సంఘం నోటా అనే అవకాశాన్ని కల్పించిందని అన్నారు. ఓటింగ్ శాతం పెరగడానికి యువత కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీ.ఆర్.డీ.వో విజయలక్ష్మి, ఆయా కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండాలి



**జనగామ బ్యూరో, మార్చి,21 (జనం సాక్షి ):** ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండాలని, నివేదికలను రోజు వారీగా అందజేయాలని డిప్యూటీ ఎన్నికల అధికారి, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఎం,సి.సి., సోషల్ మీడియా, కంట్రోల్ రూమ్, కాల్ సెం టర్, ఎన్నికల నోడల్ అధికారులతో నిర్వహణ తీరుపై సమీక్షించారు. ప్రతి నియోజక వర్గానికి 3 ఫ్లైయింగ్ సర్వేలన్స్, 3 స్టాటిస్టికల్ సర్వేలన్స్, 3 వీడియో సర్వేలన్స్, చొప్పున 3 నియోజక వర్గాలకు 27 బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనాలకు జి.పి.ఎస్. సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నా మన్నారు. సోషల్ మీడియా టీమ్ రోజువారీ నివేదిక ఇవ్వాలన్నారు. కాల్ సెంటర్ నిరంతరాయంగా పనిచేయాలని, నమోదైన కాల్స్ వివరాలు తెలియజేయాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా నమోదైన ఫిర్యాదు ల వివరాల నివేదిక అందించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ఓటు హక్కు విశిష్టత తెలియపర్చాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పి సి.ఈ.ఓ.అనిల్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్, ఈ.డి.ఎం. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల పరిశీలన

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్



**జనగామ బ్యూరో,మార్చి 21(జనం సాక్షి ):** పదవ తరగతి వార్షిక పరీక్షల సరళిని పట్టణం లోని స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్తు, మరుగు దొడ్లు, తదితర సౌకర్యాలను పరిశీలించారు. మాస్ కాపీలు జరగకుండా పర్యవేక్షి ంచాలని చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లను ఆదేశించారు. అలాగే వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రాము, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఇళ్లకు తగిలేలా జెట్ విమానం చక్కర్లు



**మల్హర్ మార్చి 21(జనంసాక్షి)**గత మూడు రోజులుగా ఇళ్లకు తగిలేలా జెట్ విమానం ఆకాశంలో చక్కర్లు కొడుతోంది. దీంతో మండల ప్రజలు అయోమయానికి గురవుతున్నారు .అసలు విమానం ఇంత కింది నుంచి అది ఇళ్లకు తగిలేలా ఎందుకు చక్కర్లు కొడుతోంది అనే సందిగ్ధంలో ప్రజలు పడితే,పిల్లలు అచ్చర్యాని గురైతే, యువత మాత్రం జెట్ విమానాన్ని సరదాగా వీడియోలు,ఫొటోలు తీస్తూ ఎంహాయ్ చేస్తున్నారు.భూబాగానికి అత్యంత సమీపం నుంచి ఎందుకు వెళుతున్నాయి ఎక్కడి వెళుతున్నాయి అంటూ గ్రామాల్లో చర్చనీయంగా మారింది. మండలంలోని తాడిచెర్ల కొందరు మాత్రం డేంజర్ జోన్ షాట్ లైట్ సర్వే అని, మరికొందరు బ్లాక్ 2 గనిని సింగరేణికీ కేటాయించిన నేపథ్యంలో వారే భూ సర్వే చేస్తున్నారు అని అంటున్నారు.అసలు ఈ జెట్ విమానం పై అధికారులకే పూర్తి సమాచారం లేనట్లుగా తెలుస్తోంది.ఆకాశంలో అందనంత ఎత్తిలో విమానం ప్రయాణిస్తుంది, ఈ జెట్ విమానం ఇండ్లకు దగ్గర గా వెళ్లేసరికి ప్రజలు ఆందోళనకు గురి అవుచున్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం



**ఖానాపూర్ మార్చి 21 (జనంసాక్షి)** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ ను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం ఆయన నివాసగృహం వద్ద పూల మాలవేసి శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జన్నారపు శంకర్, తదితరులు ఉన్నారు.

## రిజర్వుడ్ ఫారెస్ట్ ను పరిశీలించిన అధికారులు



**సిర్పూర్ టి మార్చ్ 22 ( జనం సాక్షి)**సిర్పూర్ టి మండల పరిధిలోని ఇటుకల పహాడ్, అడవి ప్రాంతంలో గల ప్లాంటేషన్ను మచన్ లను గురువారం ఫారెస్ట్ అడిషనల్ ఇన్స్పెక్టర్ జనరల్ కైలాస్ భీమ్రావు, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్, పరిశీలించారు. డీ గ్రేడ్ భూమిని పరిశీలించి మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు, అనంతరం మాలిని రోడ్డు వలన కోల్పోతున్న రిజర్వుడు ఫారెస్ట్ కు బదులుగా ఇటికల పహాడ్ ఫారెస్ట్ లో భూమిని గుర్తించి ప్లాంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వారి వెంట అరెస్టు సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సాహిద్, నరేష్, వీరన్న ఉన్నారు,

## ప్రజలను చైతన్య పరచడంలో కావులది కీలకపాత్ర




**నిర్మల్ బ్యూరో, మార్చ్21, జనం సాక్షి,,** తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్మల్ నర్సింగ్ హోమ్ లో గల సాహితీ క్షేత్ర సమావేశం మందిరంలో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా తెరవే గౌరవ అధ్యక్షుడు దామెర రాములు పాల్గొని ప్రసంగించారు. ప్రజలను చైతన్యవంతం చేయడంలో కవిత్వం, కీలక పాత్ర పోషిస్తుందని, కవిత్వం లేని సమాజాన్ని ఊహించలేమని, కవులు ఎప్పుడు ప్రజల వైపు నిలబడతారని దామెర రాములు అన్నారు. మానవ సంబంధాలను కవిత్వం మాత్రమే వ్యక్తం చేస్తుందని, కవి సత్యం వైపు నిలబడి కవిత్వం రాస్తారని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో తెరవే నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల హనుమంతు సలహా సభ్యులు పత్తి శివప్రసాద్ కోశాధికారి పోలీస్ భీమేష్, సంపత్ మరియు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్



**తొర్రూరు రూరల్, మార్చి 21(జనం సాక్షి)**రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్ అన్నారు. మండలంలోని పోలెపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో తొర్రూరు మండలం నుంచి కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధిక ఓట్లు వచ్చేలా యువత కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 4 గ్యారంటీలు అమలు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వరంగల్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి




**బెల్లంపల్లి, మార్చి 21, (జనంసాక్షి) :**గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురు గాలులు వడగళ్ళ వాన వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని వెంటనే వారికి నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యుడు కొండు బానేష్ డిమాండ్ చేశారు. గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతులను గుర్తించి పంట నష్టం అంచనా వేసి పరిహారం అందించాలన్నారు. ఉద్యాన పంటకు ఎకరాకు 20 వేల రూపాయలు, మామిడికి ఎకరాకు 30 వేల రూపాయలు, వరి కి ఏకరాకు 10 వేల రూపాయలు, మొక్కజొన్నకు 15 వేల రూపాయల పరిహారం అందించాలన్నారు. జంతువులు మరణిస్తే ఒక జంతువుకి 30 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## అంబెడ్కర్ జయంతి విజయవంతం చెయాలి

### పూలే,అంబెడ్కర్ సేవా రత్న అవార్డులు పంపిణీ

### అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్



**మల్హర్, మార్చి 21(జనంసాక్షి)**భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ 133వ జయంతి పురస్కరించుకుని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న అంబెడ్కర్ జయంతి రోజున మహనీయుల ఆశయ సాధనలో కృషి చేస్తున్న వారిని గుర్తించి పూలే-అంబెడ్కర్ సేవా రత్న అవార్డులు ఇవ్వడం జరుగుతుందని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ తెలిపారు .గురువారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో అంబెడ్కర్ జయంతి ఉత్సవాల, పూలే ,అంబెడ్కర్ సేవా రత్న అవార్డుల ఆహ్వాన కరపత్రాలను సొసైటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లింగమల్ల మాట్లాడారు మెరుగైన సమాజ నిర్మాణం కోసం,మహనీయుల ఆశయ సాధన కోసం సొసైటీలో ఉన్న వనరుల మేరకు మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ, వారి జీవిత చరిత్ర గ్రంధాలు,పేద విద్యార్థులకు విద్య ఆర్థిక పరంగా ఆదుకోవడం,సామాజికంగా సేవలందించే వారిని ఘనంగా సన్మానించి,అవార్డులు ఉచితంగా అందజేయడమే. సొసైటీ లక్ష్యమన్నారు.ఈ జయంతి ఉత్సావాల్లో సొసైటీ సభ్యులు, అంబెడ్కర్ వాదులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,అంబెడ్కర్, విద్యార్థి సంఘాలు, కుల,మత, వర్గ, తేడా లేకుండా సంబడ వర్ణం ఈ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఏవైయు కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్,ఏడబ్ల్యుయు జిల్లా అధ్యక్షురాలు,ఏవైయు జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్,ఏఏఫ్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్ర సారయ్య,ఏడబ్ల్యు కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, మండల ఉపాధ్యక్షురాలు ఎడ్ల పొసక్క,ఏవైయు జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్,కాటారం ఏవైయు కాటారం అధ్యక్షుడు వెల్పేల మహేందర్,కార్యకర్త బిర్నేని అఖిల్ పాల్గొన్నారు.

## టైలర్లకు పెన్షన్ సదుపాయం కల్పించాలి

### టైలర్ల సంఘం జేపీసీ రాష్ట్ర చైర్మన్ గాలి తిరుపతి



**బచ్చన్నపేట మార్చి 21( జనం సాక్షి)**50 సంవత్సరాలు దాటిన టైలర్ పని చేసే ప్రతి వ్యక్తికి 5000 రూపాయల పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని టైలర్ అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలంలో టైలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమప్పటి నుంచి ఇప్పటివరకు టైలర్ల సమస్యల గురించి కొట్లాడుతూనే ఉన్నాం కానీ ఇప్పటివరకు టైలరింగ్ చేసే వారిని చిన్న చూపుగా చూస్తు న్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను కోరేది ఒకటే ప్రతి ఒక్క టైలర్కు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు. 50 ఏళ్లు దాటిన వారికి పించన్ ఇవ్వాలని బ్యాంకు నుండి నేరుగా మిత్తి లేని రుణాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు రెడీమేడ్ దుస్తుల వల్ల టైలర్లకు గిరాకి లేక బ్రతికే భారంగా ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా టైలర్ లను చిన్నచూపు చూడకుండా టైలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నానని అదేవిధంగా టైలర్లకు ప్రతి మండలంలో స్కూలు యూనిఫామ్ ఇచ్చి జీవనోపాధి కల్పించాలని కోరారు ఈ సమావేశంలో పాల్గొన్నవారు G నరసింహు లు సుధాకర్ నర్సింగరావు రమేష్ పాల్గొన్నారు

## ఇతర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుందాం



## హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి

**వరంగల్ ఈస్ట్, మార్చి 21 (జనం సాక్షి)** ఇతర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుందామని హనుమకొండ ఏసీపీ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని హనుమకొండ డివిజినల్ పోలీసుల ఆధ్వంర్యంలో పీస్ కమిటీనీ సమావేశాన్ని సుబేదారి స్వాగత్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించారు. హనుమకొండ డివిజన్ పరిధిలోని వివిధ మతాలకు చెందిన మత పెద్దలు పాల్గొన్న ఈ సమావేశానికి హనుమకొండ ఏసీపీ ముఖ్య అతిధిగా హాజరుయి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై అన్ని మతాల వారు ముందుకు రావాలని, శాంతిని పరిరక్షించ్చాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై వుందని. సంతోషల నడుమ మనం పండుగులను జరుపుకుం దామని .ముఖ్యం అందరు పోలీసుల సూచనలను తప్పక పాటించాలని ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబేదారి, హనుంకొండ, కేయూ పోలీస్ స్టేషన్ల ఇన్స్ స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, సతీష్, సంజీవ్ తో అన్ని మతాలకు చెందిన మత పెద్దలు పాల్గొన్నారు.

# గుప్త నిధుల తవ్వకాలు పోలీసుల అదుపులో నిందితులు



**మంగపేట మార్చి 21(జనంసాక్షి)**మండలంలోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రానికి సమీపంలో గుప్త నిధుల కోసం వేటగాళ్లు రెచ్చిపోయారు పట్టపగలే తవ్వకాలకు తెరలేపారు. వివరాల్లోకి వెళితే జిల్లాకు చెందిన పది మంది ముఠాగా ఏర్పడి యదేచ్ఛగా గుప్త నిధుల తవ్వకాలు నిర్వహిస్తున్నారు.వీరంతా ములుగు జిల్లా వాసులే అయినట్టు సమాచారం.ఈ ముఠాలో ఒకరు అటవిని రక్షించాల్సిన ఫారెస్ట్ అధికారే...ప్రధాన సూత్రధారిగా ఉన్నట్టు తెలుస్తోంది .మల్లూరు గ్రామానికి చెందిన రైతు పోడు భూమిలో తవ్వకాలు చేస్తున్నారని పక్కా సమాచారంతో స్థానిక ఎస్సై గోదరి రవికుమార్ తన సిబ్బందితో తనిఖీ నిర్వహించగా కొందరు పట్టుబడ్డరని సమాచారం ? అందులో మహిళలను సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం... ముఠాలోని మరి కొంతమంది పరారీలో ఉన్నట్టు సమాచారం. ముఠాలో ఫారెస్ట్ అధికారి బైక్ తో పాటు మరో ఆరు బైక్ లను స్టేషన్ కు తరలించినట్టు తెలుస్తోంది.సంఘటన స్థలంలో క్షుద్ర పూజలు నిర్వహించి పసుపు, కుంకుమలు చల్లి కోళ్లను కోసి తాటికల్లు పెట్టి పూజలు నిర్వహించారు.

## రెడ్డి కుల సంఘం ఆధ్వర్యంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**మహదేవపూర్ మార్చి 21 (జనం సాక్షి).** రెడ్డి గాండ్ల కుల సంఘం ఆధ్వర్యంలో సూరారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐటీ మంత్రి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంతిని నియోజకవర్గం ఎమ్మెల్యే గా దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపు కోసం కృషి చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తల అండగా ఉండి అనునిత్యం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తూ దుద్దిల్ల శ్రీధర్ బాబు నమ్మిన వ్యక్తి అంచలంచెలుగా గ్రామ సర్పంచ్ నుండి మలహార్ మండల్ ఎంపీపీ గా జిల్లా డిసిసి అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అండదండలతో పాటు ప్రోద్ బలముతో తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన అయిత ప్రకాశ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం రోజున సూరారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడక ప్రతాపరెడ్డి . చల్ల రమేష్ రెడ్డి ములకల శ్రీనివాస్ తులసి మహేష్ సాంబశివరెడ్డి లచ్చిరెడ్డి చిన్న రాంరెడ్డి చల్ల బాబు నాగుల లక్ష్మరెడ్డి. రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ శబరిష్ ఐపీఎస్



**నూగూర్ వెంకటాపురం మార్చి 21(జనం సాక్షి ):**వెంకటాపురం మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ ను ఎస్పి శబరిష్ ఐపీఎస్ ములుగు డిఎస్పి రవీందర్ గురువారం నాడు సందర్శించడం జరిగింది .అనంతరం ఆయన అధికారులకు సూచించారు త్వరలో పార్లమెంట్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడానికి ఎన్నికలు సజావుగా సాగేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి జిల్లా పోలీస్ అధికారులకు స్థానిక పోలీస్ హెడ్క్వార్టర నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,త్వరలో రా ష్ట్రంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తీసుకో వాల్సిన చర్యలను వివరించారు. సాధారణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్‌బాక్స్ భద్రపరిచే ప్రదేశం, ఎన్నికల సమయంలో భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మండల వ్యాప్తంగా చెక్‌పోస్టులు, సీసీ కెమెరాల ఏర్పాటు, రెవెన్యూ, పోలీస్, ఫారెస్ట్, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, ఇన్‌కమ్ టాక్స్, తదితర శాఖలసమన్వయ ఆవశ్యకతను వివరించారు. ఇప్పటినుంచే కట్టడి చర్యలు చేపట్టాలన్నారు. పకడ్బందీ ప్రణాళికతో పోలీస్‌శాఖ సంసిద్ధమై ఉండాలని సూ చించారు.ఆయా వర్గాల మత పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి శాంతి కమిటీలు నియమించాలన్నారు. అలాగే ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆ దేశించారు.పోలింగ్ స్టేషన్లో వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి సూచనలు చేయడమైనది అదే విధంగా త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు సమర్ధవంతంగా చేయాలని సూచించారు.

# త్రాగునీటి సరఫరా పై పర్యవేక్షణ



**ఖానాపూర్ మార్చి 21 (జనంసాక్షి)** మండలంలోని బీర్నంది, ఎర్వచింతల్, కొలాంకూడా గ్రామాలలో త్రాగునీటి సరఫరా పై డి ఎల్ పి ఓ రమేష్ ఆరా తీశారు. గురువారం ఆయా గ్రామాలలో పర్యటించిన ఆయన పూర్తిస్థాయిలో పర్యవేక్షించారు. త్రాగునీటి సరఫరా పైపులైన్లు, బోర్లు తదితరులను కులం కుశంగా పరీక్షించారు. లోటుపాట్లను సవరించి త్రాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీ ఓ చంద్రశేఖర్ తో పాటు సిబ్బంది ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం కోసం కృషి చేస్తాను

## నియోజకవర్గ ఇన్చార్జ్ విలాస్ గాదేవార్



**భైంసా మార్చ్ 21 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,ముధోల్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైబావం కోసం కృషి చేస్తానని నియోజకవర్గం ఇంచార్జీ విలాస్ గాదేవార్ అన్నారు.గురువారం బైంసా పట్టణంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..2001లో నుండి బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు.మాజీ సీఎం కెసిఆర్ హాయంలోనే రాష్ట్రం తో పాటు ముధోల్ నియోజక వర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. బీ ఆర్ఎస్ పార్టీ అధికారం కొల్పోగనే మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి స్వార్ధం కోసం పార్టీ మారాడని విమర్శించారు. నాయకులు మధ్యలో వచ్చిన మధ్యలో వెళ్ళినా .. నిజమైన కార్యకర్తలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారన్నారు. తను ఉద్యమ కాలం నుండి కెసిఆర్ వెంటే ఉన్ననాన్నరు.కార్యకర్తల ఎవ్వరు అధైర్యపడద్దాని బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా యాదగిరి మురళి ఎన్నిక



**కొత్తగూడ మార్చి 21 జనంసాక్షి:**కొత్తగూడ మండలం నూతన బిజెపి మండల అధ్యక్షులు గా మండల కేంద్రానికి చెందిన యాదగిరి మురళి ని నియమించినట్టు బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు యలమంచలి వెంకటేశ్వర్ రావు,ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం తెలిపారు.మండలంలోని గుంజేడు దేవాలయం ఆవరణలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా నూతన మండల అధ్యక్షులు గా యాదగిరి మురళి ని ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా నూతన బిజెపి మండల అధ్యక్షులు గా ఎన్నికైన యాదగిరి మురళి మాట్లాడుతు పార్టీ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుతానని, పార్టీ బలపేతం కోసం కృషి చేస్తానన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పని చేస్తానని పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేసి మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన బీజేపీ బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వర్ రావు ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు వాసం మునిందర్ ,జాడి సారయ్య ,సంకెపల్లి. వెంకట్ రెడ్డి జిల్లా నాయకులకు, మండల నాయకులకు,బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ పోగ్రాం

## యువతకు ఎస్ఐ ఆర్ అశోక్ సూచనలు



**నూగూర్ వెంకటాపురం మార్చి 21(జనం సాక్షి ):-** వెంకటాపురం మండలంలో ఎదిర కాలనీ గ్రామంలో ఎస్ఐ ఆర్ అశోక్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు, ఎస్సై మాట్లాడుతూ యువత ఎవరూ గంజాయికి గుడుంబాకు నిషేధిత మత్తు పదార్థాలకు అలవాటు పడి వాటికి బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు, బాల్య వివాహాలు చిన్నవయసులో ప్రేమ పేరుతో బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోకుండా ఫోక్సో చట్టం గురించి వివరించారు, యువత ఎప్పుడూ చెడు అలవాట్లకు దూరంగా ఉండి వారి చదువులకు ఉద్యోగాలు సంపాదించుకోవడానికి ఎటువంటి సహాయం కావలసిన పోలీస్ శాఖ తరపున మేము ముందు ఉండి సహాయం చేయటం కోసం సిద్ధంగా ఉన్నామని తెలిపారు, గంజాయి గుడుంబా బెల్లం మరియు పటిక వంటి వాటిని సరాపర చేయడం లాంటివి చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సైబర్ నేరస్థుల వలలో ఇరుక్కుపోకుండా ఆన్లైన్ మోసాల గురించి వివరించారు గ్రామస్తులు అందరికీ కూడా ప్రభుత్వం నిషేధిత విప్లవ సంఘాలకు పార్టీలకు సహకరించవద్దని వాటికి సంబంధించిన వ్యక్తులు ఎవరైనా గ్రామాల్లో సందర్శించిన లేదా కొత్త వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలియపరిచారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**జనగామ బ్యూరో, మార్చి 21(జనంసాక్షి ):**శ్రీ కల్ప సోషల్ సర్వీసెస్ జనగామ సంస్థ వారు మహిళ దినోత్సవ పురస్కరించుకొని వడ్లకొండ గ్రామంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని జయంతి విచ్చేసి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని అప్పుడే కుటుంబము సమాజము బాగుంటుందని మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని అందుకు సపోర్ట్ చేస్తున్న పురుషులకు కూడా ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఒక పురుషుని విజయం వెనుక మహిళ ఎలా ఉంటుందో అలాగే ఒక మహిళ విజయం వెనక పురుషులు వారి కుటుంబం ఉంటుంది అని తెలిపారు. సమస్త వ్యవస్థాపకులు ఆలేటే కల్పలత మాట్లాడుతూ మహిళలు చాలా శక్తివంతులని కానీ వారి శక్తిని వారు గుర్తించక వేరొకరిపై సహాయము కోరతారని అలా కాకుండా వారిలోని శక్తియుక్తులను గుర్తించి పదం పెట్టి సరియైన ప్రణాళికతో సరైన ముందుకు వెళితే విజయం తథ్యం అని తెలిపారు. గ్రామీణ మహిళల ఉపాధి కల్పన సంస్థ లక్ష్యం అని వారికి సహాయ సహకారాలు అందించడానికి సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక నైపుణ్యత కలిగిన పేపర్ ఆర్టిస్ట్ స్వప్న మరియు జనగామ జిల్లాలో మొదటి మహిళా ఆటో డ్రైవర్ సునీత మరి కొద్ది మంది మహిళలను ఏబీవీ డిగ్రీ కాలేజ్ గిరిజన మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు విజేతలకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడండి



### బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే
### ఇంజనీరింగ్ అధికారులతో నీటి సరఫరా తీరు పై సమావేశం

**వరంగల్ ఈస్ట్, మార్చి 21 (జనం సాక్షి)** నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.గురువారం ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు ఆయా డివిజన్ లలో నీటి ఇబ్బందులు తీవ్రం గా ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడానికి 66 డివిజన్ లలో ప్రతి డివిజన్ కు సూక్ష్మ ప్రణాళిక (మైక్రో ప్లాన్ ) తయారు చేయాలని స్థానికం గా ఉన్న పరిస్థితుల పై అవగాహన ఏర్పరచు కొని తగు పరిష్కార మార్గాలతో సిద్దం గా ఉండాలని, తక్కువ నీరు వచ్చే ప్రాంతాలను (టెయిల్ ఎండ్ )గుర్తించాలని,వేసవి కాలం దృష్ట్యా ఆయా డివిజన్ లలో ఎన్ని చేతి పంపులు ఉన్నాయి? అందులో పనిచేసేవి ఎన్ని? రిపేరింగ్ దశలో ఎన్ని ఉన్నాయో వాటికి సంబందించిన ప్రోగ్రెస్ ఉండాలని 2-3 రోజుల్లో మరమత్తులు చేయించి వినియోగం లోకి తీసుకురావాలని,చివరి పాయింట్ వరకు ఉన్న గృహాలకు నీరు అందించాలని ఇందుకోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో స్పష్టత ఉండాలని, నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో వాల్వు ల పనితీరు పరిశీలించాలని ఈ సందర్భం గా కమీషనర్ తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ లు శ్రీనివాస్ రాజయ్యా డి ఈలు రవికుమార్ సంతోష్ బాబు సారంగం కృష్ణమూర్తి రంగారావు దేవానంద్ తదితరులు పాల్గొన్నారు

# వాజేడు మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన







### త్రాగునీరు సమస్యపై ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం
### డిపిఓ పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్
### సమావేశం నుండి బయటకు వెళ్లిన డిపిఓ

**ములుగు ప్రతినిధి,మార్చి21(జనం సాక్షి):-**ములుగు జిల్లా వాజేడు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తాగునీటి సరఫరా సమీక్ష సమావేశంలో పాల్గొన్న ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు డిపిఓ స్వరూప పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక ఐఏఎస్ పేరు చెప్పి పంచాయతీ కార్యదర్శుల దగ్గర నుండి ముడుపులు వసూలు చేయడం సరైన పద్ధతి కాదని నీ పద్ధతి మార్చుకోకపోతే వేటు పడక తప్పదని హెచ్చరించారు.తక్షణమే ఈ సమావేశ హాల్ నుండి వెల్లిపోవాలని ఆదేశించడంతో డిపిఓ స్వరూప బయటకు వెళ్లారని ప్రజలలో వినికిడి, పద్ధతిమార్చుకోకపోతే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. వాజేడు మండలంలో త్రాగు నీరు సమస్యపై దృష్టిసాదించిన కలెక్టర్ ఇలా త్రిపాటి.ప్రధానంగా త్రాగునీటి సమస్య ఉన్న గ్రామాలలో పర్యటిం చారు.మురుమూరు గ్రామపంచా యతీలో బిజినపల్లి గ్రామంలో, చెరుకూరు గ్రామపం చాయతీ శ్రీరామ్నగర్ గ్రామంలో పలు గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉన్నందున త్రాగునీటి బోరు శాంక్షన్ చేశారని తెలిపారు. భీమవ రం,భువ నపల్లి, గ్రామాలలో త్రాగునీటి సమస్య అధికంగా ఉన్నం దున పైపులైను శాంక్షన్ చేశారని, ఇటీవల కాలంలో వైరల్ ఫీవర్ పట్టిపీడించాయని ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ,మిసిని భగీరథ డిఈ,వాజేడు స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్,ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు,మండల తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ జోనల్ బిజెపి ఎస్టి మోర్చా ఇన్చార్జిగాకొత్త సురేందర్



**ములుగు ప్రతినిధి,మార్చి21(జనం సాక్షి):-** గురువారం రోజున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని మూడవసారి ప్రధాని చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో ని 3 పార్లమెంట్ జోన్ వారీగా బిజెపి ఎస్టీ మోర్చా ఎలక్షన్ ఇన్చార్జిలను తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ప్రకటించడం జరిగింది.బిజెపి ఎస్టీ మోర్చా వరంగల్ జోన్ గా కొత్త సురేందర్ ని నియమించడం జరిగింది.బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న పార్లమెంటు సీట్లు మొత్తం భారతీయ జనతా పార్టీ కైవాసం చేసుకునే విధంగా పనిచేయాలని అన్నారు అదేవిధంగా 10సంవత్స రాల కాలంలో నరేంద్ర మోడీ చేస్తున్న పనులను పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి చేరవేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు.నాపై నమ్మకంతో వరంగల్ జోనల్ ఇన్చార్జిగా ఎన్నిక చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి కి మరియు బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ కి మరి యు బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం కి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలియజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

## అడిషనల్ ఏ ఎస్ పి చెన్నయ్య



**డోర్నకల్, మార్చి 21 (జనం సాక్షి )**అతి త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ బంధ ఉపేందర్ రావ్ ఆధ్వర్యంలో గురువారం డోర్నకల్ పట్టణంలో పోలీస్ సిబ్బంది పారా మిలిటరీ,సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు కవాతును నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుండి బయలుదేరిన కవాతు బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం నుండి ఎస్సీ బీసీ కాలనీ, సుభాష్ట్రీట్, మెయిన్ బజార్, మసీద్ సెంటర్, బ్యాంకు స్ట్రీట్, గాంధీ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు చేరుకుంది.ఈ సందర్భంగా అడిషనల్ ఏ ఎస్ పి చెన్నయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు సమస్య ఆత్మకమైన గ్రామాలను గుర్తించి పోలింగ్ సజావుగా సాగే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తామని తెలిపారు పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తామని వివరించారు కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పి తిరుమలరావు, డోర్నకల్ సిఐ బంధం ఉపేందర్ రావు, బయ్యారం సిఐ రవి, డోర్నకల్ ఎస్సై సంతోష్ కుమార్, ఏఎస్ఐ కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర గాయకులు వీరబోయిన ఉపేందర్ యాదవ్ పోలీస్ సిబ్బంది రవి సైదులు కృష్ణ మహిళ పోలీసులు దేవి నస్రిన్ తదితరులు పాల్గొన్నారు